ఆయన గళంలోంచి పల్లవించిన.. యుగళ గీతం.. సరసమాడుతుంది. విరహ గీతం... పరితాపం చెందుతుంది. భజన అయితే.. దేవుణ్నే పరవశింపజేస్తుంది. దేశభక్తి గీతమైతే.. నరనరాల్లో నిప్పుకణికలు రాజేస్తుంది. శాస్త్రీయ గీతమైతే.. స్వరాభిషేకం చేసుకుంటుంది. ఖవ్వాలీ ఖుషీ అవుతుంది. గజల్ వహ్వా అంటుంది. ఇలా నవరసాలొలికించే గాత్రం మొహమ్మద్ రఫీ సాబ్‌ది. నేపథ్య గీతానికి భాష్యం చెప్పిన ఆయన పాట ఓ చోట అలల అలజడి లేని కోవెల కోనేరులా ప్రశాంతంగా వినిపిస్తుంది. వేరేచోట కొత్త వరదొచ్చిన గంగలా ఉప్పొంగుతుంది. మరోచోట ఉవ్వెత్తున ఎగిసిపడే కడలి కెరటాన్ని గుర్తుచేస్తుంది. ఇన్నేసి వింతలున్న రఫీ గొంతు హిందీ చలనచిత్ర సంగీత సామ్రాజ్యాన్ని మూడు దశాబ్దాలు ఏలింది. ఆయన ఆలపించిన వేల పాటల్లో వెలకట్టలేనివే అధికం. గాయకుడిగా రఫీ చిరునామా హిమశిఖరాగ్రం. వ్యక్తిత్వం పరంగా ఆయన నివాసం అనంతాకాశం. డిసెంబర్ 24న ఆ మహాగాయకుడి శతజయంతి. ఆ గానవిద్వాంసుడిని తెలుచుకోవడానికి ఇంతకన్నా గొప్ప సందర్భం ఏముంటుంది? తెరిచిన పుస్తకమే అయిన రఫీ జీవితం.. ఆయన పాడిన గమకాల కన్నా మధురం..

... త్రిగుళ్ల నాగరాజు

డిసెంబర్ 24
మొహమ్మద్ రఫీ
శతజయంతి

కవర్ స్టోరీ



# తారీఫ్ కరూ.. రఫీ సాబ్!